బాలల సదన్ సందర్శన

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

హాస్టళ్లు నడుపుతున్న యాజమాన్యాలతో మహిళా శిశుసంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శాంతిశ్రీ మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల సదన్ శిశు గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్టళ్లలో మెనూ బయటి డిసిప్లే చేయాలన్నారు. బయటి నుండి ఫుడ్ తీసుకోకూడదని చెప్పారు. పాత హిస్టరీని పరిశీలించి సెక్యూరిని ఏర్పాటు చేయాలని తెలిపారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. సందర్శకుల రిజిష్టర్ ఉండాలని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విశ్వమోహన్‌రెడ్డి, జిల్లా రెసిడెన్షియల్ స్కూళ్ల కో-ఆర్డినేటర్ బాలాజీ నాయక్, ఆర్ఐఒ దుర్గారావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ శ్రీలక్ష్మి, ప్రొటెక్షన్ జిల్లా అధికారి రమణ తదితరులు పాల్గొన్నారు.

పని ప్రదేశాలు సురక్షితమేనా?

- మహిళా ఉద్యోగులు భయంతో రాత్రిపూట విధులు
- ఆస్పత్రుల్లో రక్షణపై ఆందోళన
- కోల్‌కతా ఘటనతో సర్వత్రా చర్చ

కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాయత్నం ఘటనతో మరో మారు పనిప్రదేశాల్లో మహిళల భద్రతపై చర్చ మొదలైంది. రాత్రి వేళల్లో రోగుల సంరక్షణ బాధ్యతల్లో భాగంగా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, సహాయకులు విధుల్లో ఉంటారు. అత్యవసరమైతే తప్ప ఏ ఒక్కరూ రాత్రంతా మేల్కొని ఉండి రోగులకు నిరంతరాయంగా సేవలు అందించే పనిలో ఉండరు. కొంత సేపు సేద తీరితే తప్ప సేవలు అందించడం రాత్రి వేళ సాధ్యం కాదు. విధి నిర్వహణలో ఉన్న వైద్యులకు ఆస్పత్రుల్లో సేదతీరేందుకు ప్రత్యేక గది, రోగులు ఉండే వార్డు పక్కనే నర్సింగ్ సిబ్బంది సేద తీరేందుకు ఓ గదిని అందుబాటులో ఉంచితే తప్ప నిరంతరాయంగా సేవలు అందించడం సాధ్యం కాదు. అలాంటి వారి కోసం ప్రస్తుతం జిల్లాలోని ఆస్పత్రుల్లో మహిళల రక్షణ సురక్షితమేనా? అన్న ప్రశ్న ఇప్పుడు తలెత్తుతోంది.

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో ప్రభుత్వరంగంలో రిమ్స్ వైద్య కళాశాల నిర్వహిస్తుండగా, ప్రయివేటు యాజమాన్యం పరిధిలో మరో వైద్య కళాశాల నిర్వహిస్తున్నారు. వీటికి తోడు జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ తరహాలో రెండు ఆస్పత్రులు ఉన్నాయి. ప్రయివేటు యాజమాన్యాలు 109 ఆస్పత్రులను నిర్వహిస్తున్నారు. వీటిలో ఇన్‌ఫెషెంట్లను చేర్చుకునే ఆస్పత్రులు 89 వరకు ఉన్నాయి. నిత్యం ఈ ఆస్పత్రుల్లో రద్దీ కొనసాగుతూనే ఉంటుంది. అత్యధికంగా ఇన్‌పేషెంట్లను చేర్చుకునే ఆస్పత్రులు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ సర్వజనాస్పత్రి, జెమ్స్ వైద్య కళాశాల బోధనాస్పత్రితో, పాటు కార్పొరేటు ఆస్పత్రులైన కిమ్స్, మెడికవర్ ఆస్పత్రులు ఉన్నాయి. వీటిలో ఇన్‌ఫెషెంట్లు అనునిత్యం వందల సంఖ్యలోనే ఉంటారు. వారి సేవలకు తప్పనిసరిగా రాత్రి వేళల్లో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది విధుల్లో ఉంటారు. వీరిలో మహిళా ఉద్యోగులే ఎక్కువ. మిగిలిన వాటిలో ఇన్‌పేషెంట్ల సంఖ్య తక్కువగానే ఉంటుంది. అక్కడ పనిచేసే ఉద్యోగుల సంఖ్య తక్కువగానే ఉంటుంది. వారి రక్షణ చర్యలు అంతంత మాత్రంగానే ఉంటున్నాయి. యాజమాన్యాలు ఏదో జరిగినప్పుడు తప్ప ఈ రక్షణ బాధ్యతలను పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదన్న భావన ఉద్యోగుల్లో వ్యక్త మవుతోంది. ఒక్కోచోట రాత్రి పూట విధుల్లో వందకు మించి ఉద్యోగులు ఉండరు. అత్యవసర విభాగాల్లో రాత్రంతా మేల్కొని విధులు నిర్వహిస్తారు. మిగిలిన విభాగాల్లో అలసట తీర్చుకునే వెసులుబాటు ఉంటుంది. కానీ ఈ వెసులబాటుకు తగ్గట్టు సౌకర్యాలు ఎక్కడా పనిప్రదేశాల్లో కనిపించడం లేదు. ప్రధానంగా ఆస్పత్రుల్లో రాత్రి పూట నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండాలి. అలాగే ప్రయివేటు ఆస్పత్రుకైతే సేఫ్టీ ఫ్రికాషన్స్ తీప్పని సరి. వీటిని ప్రభుత్వ బోధనాస్పత్రుల్లో అయితే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ప్రభుత్వాస్పత్రులైతే డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ ఎడ్యుకేషన్ పర్యవేక్షణ ఉంటుంది. వీటిలో రక్షణ అంశాన్ని ఆస్పరతి ప్రారంబించినప్పుడే సంబంధిత నిబంధనలకు లోబడి అన్ని ఉంటే తప్ప అనుమతులు ఇవ్వరు. కానీ, ప్రస్తుతం అందుకు భిన్నమైన పరిస్థితి ఆస్పత్రుల్లో కొనసాగుతోంది. ప్రభుత్వ, ప్రయివేటు అన్న తేడా లేకుండా రాత్రి పూట సేవలందించే మహిళా వైద్యులు, నర్సింగ్ ఇతర మహిళా ఉద్యోగులకు కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండడం లేదు. కార్పొరేటు, ప్రయివేటుతో పాటురిమ్స్ వైద్య కళాశాలలో సైతం మహిళా ఉద్యోగులకు పనిప్రదేశాల్లో అందిస్తున్న రక్షణ చర్యలు సురక్షితమేనా? అన్నది అనుమానమే.

ఆందోళన చేస్తున్న రిమ్స్ వైద్య సిబ్బంది (ఫైల్)

కేరళలో స్పేస్ ఆడిట్‌కు ప్రభుత్వ ఆదేశాలు

బెంగాల్ హత్యాచార ఘటన నేపథ్యంలో స్పేస్ ఆడిట్‌కు కేరళ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన నిర్ణయం తీసుకుంది. అక్కడి సిపిఎం ప్రభుత్వం మెడికల్ కాలేజీల్లో స్పేష్ ఆడిట్‌తో పాటు మాక్ట్రిల్స్ నిర్వహణ, సిసిటివి కెమెరాల ఏర్పాటు, వాకీటాకీల వినియోగం, అనుమతి లేనివారికి రాత్రివేళ ఆస్పత్రిలో ఉండేందుకు నిరాకరించడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించింది. ఇవేకాకుండా రాత్రిపూట డ్యూటీ ముగించుకొని వెళ్లే మహిళా ఉద్యోగులకు భద్రత కల్పించాలని, వీధి కుక్కల దాడుల నుంచి సిబ్బంది, విజిటర్స్‌ను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం సాయంతో తగిన ప్రణాళికలు అమలు చేయాలని ఆదేశించారు. అన్ని వైద్య కళాశాలలు 'కోడ్ గ్రే' ప్రొటోకాల్‌ను అమలు చేయనున్నారు. రోగితో సహా ఎవరైనా దూకుడుగా, దుర్భా షలాడుతున్నప్పుడు, హింసాత్మకంగా, బెదింపులు ప్రవర్తనను కలిగి ఉన్నప్పుడు దీనిని అమలు చేస్తారు. డ్యూటీ రూమ్స్, ఎగ్జామినేషన్ రూమ్స్, రెస్ట్ రూమ్స్‌లనూ తనిఖీ చేస్తున్నట్లు అక్కడి ప్రభుత్వం ప్రకటించింది.

సుప్రీంకోర్టు ఏం చెపుతోంది?

పనిప్రదేశంలో మహిళలు ఎదుర్కొంటున్న వేధింపులపై ఆందోళన వ్యక్తం చేస్తూ కోల్‌కతా వైద్య విద్యార్థి హత్యాచార ఘటన కేసును సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు క్షేత్రస్థాయిలో మార్పులు తెచ్చేందుకు మరో ఘటన జరిగే వరకు ఎదురుచూడొద్దని అభిప్రాయపడింది. వ్యవస్థలోనే లైంగిక హింస మూలాలు ఉన్నాయని, భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ప్రస్తావించారు. 1973 నాటి 'అరుణా షాన్బాగ్' కేసును ఆయన ప్రస్తావించారు. మహారాష్ట్రలోని కింగ్ ఎడ్వర్డ్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేసిన అరుణా షాన్బాగ్ ఉదంతాన్ని ఆయన ప్రస్తావించారు. అలాంటి ఘటనే కోలకత్తా వైద్య విద్యార్థి హత్యాచార ఘటనగా ప్రస్తావించిన ఆయన మరో ఘటన వరకు వేచి చూడకుండా పనిప్రదేశాల్లో భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు.

కొనసాగుతున్న ఆందోళన

కోల్‌కతా ఘటన నేపథ్యంలో జూనియర్ వైద్యుల ఆందోళన కొనసాగుతోంది. రిమ్స్ ఆవరణలో చేపట్టిన ఆందోళనకు ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాల నుంచి సంఘీభావం వ్యక్త మవుతోంది. మరో వైపు జూనియర్ డాక్టర్లు ఆందోళనకు ఐఎంఎ మద్దతు ప్రకటించింది. 24 గంటల పాటు తమతమ ఆస్పత్రుల్లో కూడా ఒపి సేవలు నిలిపి వేసి సంఘీభావం తెలిపారు. గత వారం రోజుల నుంచి రిమ్స్‌లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ వైద్యులు, 150 మంది హౌస్సర్జన్లు, 600 మంది మెడికోలు ఆందోళనలో కొనసాగుతున్నారు. వీరికి మద్దత్తుగా వామపక్షాలు, ప్రజాసంఘాలు శాంతి ర్యాలీలు, కొవ్వొత్తుల ర్యాలీలు చేపట్టారు. పిఎంపిల సంఘం సంఘీభావాన్ని తెలిపి నగరంలో ర్యాలీ నిర్వహించారు.

సిసి కెమెరాలు అమర్చాలి

కోల్‌కతా యువ వైద్యురాలిపై ఘటన పనిచేసే చోట మహిళా ఉద్యోగులకు కనీస భద్రతను మరోమారు గుర్తు చేస్తోంది. మహిళా రక్షణ చట్టాలు ఎన్ని ఉన్నా వాటి అమలులో ఉదాసీన వైఖరితో కలకత్తా లాంటి ఘటనలు పునరావృతమవుతు న్నాయి. వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. రేయింబవళ్లు పనిచేయాల్సిన ఆస్పత్రుల్లో ఇలాంటి ఘటనలు ఉద్యోగుల్లో భయాందోళనలకు గురిచేస్తోంది. పనిప్రదేశాల్లో, లిఫ్టుల్లో మహిళలకు రక్షణ కల్పించడంలో భాగంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి.

- పురుషోత్తం నాయుడు, ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

రిమ్స్ వంటి చోట్ల భద్రత పెరగాలి

పనిప్రదేశాల్లో మహిళలకు రక్షణ కరువైంది. లైంగిక వేధింపులు పెరుగుతున్నాయి. ప్రధానంగా ఆస్పత్రుల్లో మహిళా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది రక్షణలో డొల్లతనం బయట పడుతోంది. ప్రభుత్వాలు ఉదాసీనత వల్లే ఈ ఘటన చోటు చేసుకుంది. ఎక్కడో ఇలాంటి ఘటన జరిగినప్పుడు హడావుడి చేసి ఆ తర్వాత రక్షణ గురించి పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా రక్షణపై పూర్తి దృష్టి పెట్టాలి. కేరళ ప్రభుత్వ తరహాలో అన్ని వైద్య కళాశాలల్లో స్పేష్ ఆడిట్ జరగాలి.

- కె.నాగమణి, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

బయట ఆహారాన్ని అనుమతించవద్దు

సంక్షేమాధికారులకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో నడుపుతున్న హాస్టళ్లకు బయటి నుంచి ఆహారం అనుమతించకూడదని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో ప్రభుత్వ వసతిగృహాలు, స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న బాలల రక్షిత గృహాలు, హాస్టళ్లు నడుపుతున్న యాజమాన్యాలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లల్లో చదువుకుంటున్న విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందించాలని ఆదేశించారు. విద్యాశాఖ విద్యార్థులకు అక్షయపాత్ర నుంచి ఆహారం వస్తుందని డిఇఒ తిరుమలచైతన్య వివరించారు. స్టోరేజ్ చేసిన తాగునీరు వినియోగించకూడదని చెప్పారు. ఆర్ఒ ప్లాంట్ ఉండేటట్టు చూడాలన్నారు. పళ్లు, కూరగాయలు ఫ్రెస్‌గా ఉండాలన్నారు. 500 దాటిన వారికి ప్రత్యేక అధికారి ఉండాలని చెప్పారు. 500 లోపల ఉన్న హాస్టళ్లకు కింద స్థాయి అధికారి ప్రత్యేక అధికారి ఉండాలన్నారు. సెక్యూరిటీ ఉండాలని చెప్పారు. డోనర్స్ ద్వారా ఆహారం సరఫరా చేస్తున్నది? లేనిది? ఆరా తీశారు. బయటి నుంచి ఆహారం తీసుకోకూడదని చెప్పారు. కాలేజీ అటాచ్డ్ హాస్టల్ ఉంటేనే నడపాలని వెనకబడిన సంక్షేమ అధికారి అనురాధ కలెక్టర్‌కు వివరించారు. మండలాలు, జిల్లా కేంద్రాల్లో ఉన్న హాస్టళ్లను గుర్తించాలన్నారు.

పిహెచ్‌సి డాక్టర్లకు ట్యాగ్ చేయాలని డిఎంహెచ్‌ఒను ఆదేశించారు. ఆహారం కలుసితం కాకుండా చూడాలన్నారు. కిచెన్ వద్ద పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ వాటర్ ట్యాంక్ క్లీనింగ్ చేయాలని, బయటి నుంచి ఆహారం తీసుకోకూడదని చెప్పారు. మషాలాలకు రంగు వేస్తున్న నేపథ్యంలో బయటి ఆహారం తీసుకోకూడదని తెలిపారు. బయటి ఫుడ్ పొల్యూషన్ అవుతుందని వివరించారు. ఎక్స్పైరీ డేట్ అయిపోతే పారవేయాలని ఆహార భద్రతా అధికారి జి.శ్రీరాములు చెప్పారు. సహాయ భద్రత నియంత్రణాధికారి వెంకటరత్నం 9704009989 నంబరుకు ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు.

ఎస్‌ఐలకు స్థానచలనం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో 26 మంది ఎస్‌ఐలకు స్థాన చలనం జరిగింది. ఈ మేరకు మంగళవారం విశాఖ రేంజి డిఐజి ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో 10 మంది వేకెన్సీ రిజర్వులో పెట్టారు.

పేరు	ప్రస్తుత స్థలం	బదిలీ స్థలం
సంచాన చిరంజీవి	ఎచ్చెర్ల ఎస్ఐ	జెఆర్‌పురం ఎస్ఐ
కూన గోవిందరావు	జెఆర్‌పురం	విఆర్ శ్రీకాకుళం
గాడుల లక్ష్మణరావ	పాడేరు ఎస్ఐ	లావేరు
చుక్క స్వామినాయుడు	లావేరు	విఆర్ విశాఖ రేంజ్
మొజ్జాడ ప్రవళ్లిక	మహిళా ఎస్ఐ	బూర్జ
గొండేల ప్రసాద్	బూర్జ	విఆర్ విశాఖ రేంజ్
వి.సత్యనారాయణ	ఇచ్చాపురం	టౌన్ పొందూరు
సిహెచ్.దుర్గాప్రసాద్	డిఎస్‌బి, అనకాపల్లి	నరసన్నపేట
బి.అశోక్‌బాబు	నరసన్నపేట	జలుమూరు
కె.మధుసూదనరావ	జలుమూరు	విఆర్ శ్రీకాకుళం
గర్భాపు రంజిత్	అనకాపల్లి	పోలాకి
వి.సత్యనారాయణ	పోలాకి	విఆర్ శ్రీకాకుళం
బి.అనిల్‌కుమార్	మందస	సారవకోట
గేదెల అప్పారావు	సారవకోట	విఆర్ విశాఖ
రేగిడి సంతోష్	అరుకు	శ్రీకాకుళం 2టౌన్1
ఎం.హరికృష్ణ	శ్రీకాకుళం 2టౌన్	విఆర్ శ్రీకాకుళం
బి.లావణ్య	పార్వతీపురం మహిళా	పాతపట్నం
ఎం.డి యాసిన్	పాతపట్నం	హిరమండలం
జి.నారాయణస్వామి	హిరమండలం	విఆర్ శ్రీకాకుళం
బి.రేవతి	శ్రీకాకుళం మహిళ	కాశీబుగ్గ
పి.పారినాయుడు	కాశీబుగ్గ	విఆర్ శ్రీకాకుళం
ఎస్.కె.ఖాదర్‌బాష	డిఎస్‌బి శ్రీకాకుళం	మందస
ఇ.చిన్నంనాయుడు	చినమేరంగి	ఇచ్ఛాపురం టౌన్
ఇమ్మంది శ్రీనివాస్	రేగిడి	ఇచ్ఛాపురం రూరల్
నగరెడ్డి లక్ష్మణ	ఇచ్ఛాపురం రూరల్	విఆర్ విశాఖ
కె.లక్ష్మి	విఆర్ శ్రీకాకుళం	శ్రీకాకుళం మహిళ

వారానికోసారి మండలాలకు వెళ్లాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

వారానికోసారి ప్రత్యేక అధికారులు మండలాలకు వెళ్లాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఆర్‌డిఒలు, మండలస్థాయి అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎఇఆర్‌ఒలంతా ఎలక్ట్రోరల్స్‌కు సంబంధించి దరఖాస్తులు పెండింగులో ఉండరాదన్నారు. ఎలక్ట్రోరల్స్‌పై టెక్కలి ఇన్‌ఛార్జి ఆర్‌డిఒ సుదర్శన్ దొరను అడుగగా,,, ఎలక్ట్రోరల్స్ వివరాలను కలెక్టర్‌కు వివరించారు. ఈ నెల 21 నుంచి ఇంటింటా సర్వే చేయాలని ఆదేశించారు. రెవెన్యూశాఖపై మ్యుటేషన్లు, పట్టాదారు పాసుపుస్తకాలు జారీపై ఏమైనా సమస్యలు ఉన్నాయా? లేవా? అని అడిగి తెలుసుకున్నారు. పెండింగులో ఉన్న దరఖాస్తులపై అలసత్వం ప్రదర్శించవద్దని ఆదేశించారు. వ్యవసాయంపై కౌలు, రీ సర్వే, తదితర అంశాలపై జెడి శ్రీధర్ వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకమూ నేరుగా మండల అధికారుల ద్వారా వెళ్లాలని ఆదేశించారు. హైకోర్టు, లోకాయుక్త కేసులపై తక్షణమే స్పందించాలన్నారు. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌పై జిల్లా అధికారి కె.మన్మథరావు శాఖపై సవివరంగా వివరించారు. ప్రజలపై అదనపు టాక్స్‌లు వేయరాదని కలెక్టర్ చెప్పారు. సర్వే అండ్ లాండ్ రికార్డులపై ఎడి విజయ్‌కుమార్ వివరించారు. గృహ నిర్మాణాలపై ఆయన మాట్లాడుతూ వంద రోజుల్లో నిర్ణయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. రోజు, వారం లక్ష్యాలు ఉండాలన్నారు. లేఅవుట్లలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, ప్రాథమికంగా సంక్షేమ అసిస్టెంట్ రెస్పాన్స్ ఉంటుందని చెప్పారు. కాంట్రాక్టర్‌పై ప్రత్యేక అధికారులు దృష్టిసారించాలన్నారు. సొంత సైట్లు ఉన్న లబ్ధిదారులపై దృష్టి సారించి నిర్మాణాలు ప్రారంభించేటట్లు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖపై డిఎంహెచ్‌ఒ డాక్టర్ బి.మీనాక్షి సీజనల్ వ్యాధులపై వివరించారు. గ్రామాల్లో కేసు వస్తే స్వయంగా డాక్టర్, ఇఒపిఆర్‌డి, ఎఎన్ఎం, ఆశా వెళ్లి అక్కడ పరిసరాలను పరిశీలించి నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటికి వెలుపల, బయట నీరు నిల్వ లేకుండా చూడాలని చెప్పారు. మహిళా శిశు సంక్షేమంపై పీడీ బి.శాంతిశ్రీ వివరించారు. జిల్లా పంచాయతీపై జెడ్‌పి డిప్యూటీ సిఇఒ వెంకటరామన్ పారిశుధ్యం, ఒడిఎఫ్ ప్లస్, చెత్త సేకరణ, ఎస్‌డబ్ల్యుపిసి, ట్యాక్స్ కలెక్షన్లు, తదితర అంశాలపై వివరించారు. చిన్న చిన్న మరమ్మతులు ఉంటే ఉపాధి హామీలో చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకంపై 23వ తేదీన జరగబోయే గ్రామసభకు అంతా హాజరు కావాలని ఆదేశించారు. భూగర్భ గనుల శాఖపై మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ గ్రామస్థాయిలో అక్రమ ఇసుక రవాణా లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి సంతకంతో ఎడ్ల బండ్లుతో ఇసుక తరలించవచ్చన్నారు. ఇసుక ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. డిఆర్‌డిఎ పీడీ కిరణ్ కుమార్ పింఛన్ల పంపిణీపై వివరించారు. పింఛన్ల పంపిణీలో ఎలాంటి సమస్య రాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. డిసిసిబిలో రుణాలు ఎంత మంది రైతులు తీసుకున్నారో ఆ వివరాలను అప్‌లోడ్ చేయాలన్నారు. ఉద్యానవనశాఖపై ఎడి వరప్రసాద్ వివరించారు. ఎపిఎంఐపి పశు సంవర్ధక శాఖలపై సమీక్షించారు. అనంతరం జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం ఈ నెల 20 నుంచి వచ్చే నెల 18 వరకు టీకాల కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు, ఆర్‌డిఒ సిహెచ్.రంగయ్య, జెడ్‌పి సిఇఒ వెంకటేశ్వరరావు, జిల్లా రిజిస్ట్రార్ కిల్లి మన్మథరావు, కో-ఆపరేటివ్ జాయింట్ రిజిస్ట్రార్ సుబ్బారావు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఉమామహేశ్వరరావు, డ్వామా పీడీ చిట్టిరాజు, ఎపిఎంఐపి డిడి శ్రీనివాసరావు, భూగర్భ గనుల శాఖ డిడి సత్యనారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

మూఢ నమ్మకాల నిరోధక చట్టం తేవాలి

కేంద్రమంత్రిని కోరిన జెవివి నాయకులు

శ్రీకాకుళం అర్బన్ :సమాజంలో పెరుగుతున్న మూఢనమ్మకాలు, అశాస్త్రీయ భావనలు పెరుగుతు న్నాయని, దీనివల్ల ప్రజాస్వామ్యం, లౌకితతత్వం దాడికి గురవుతుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ఆందోళన వ్యక్తం చేశారు. అందు మూఢ నమ్మకాల నిరోధక చట్టం తీసుకొచ్చేం దుకు కృషి చేయాలని విన్నవించారు. నగరంలోని ప్రజాసదన్‌లో కేంద్ర పౌర విమానయాశాఖ మంత్రి మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును మంగళవారం జనవిజ్ఞాన వేదిక నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. మూఢనమ్మకాలను, ఆశాస్త్రీయ భావజాలాన్ని తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలనానరు. మూఢ నమ్మకాలను సమాజం నుంచి దూరం చేయాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. తద్వారా శాస్త్రీయతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. వీటివల్ల అభివృద్ధికి అవరోధం గా మారుతుందన్నారు. సైన్స్ ఉద్యమ ఫలితంగా కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఈ చట్టాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఆంధ్రాలోనూ ఈ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఆయనతో పాటు జెవివి ప్రతినిధులు కుప్పిలి కామేశ్వరరావు ఉన్నారు.

న్యాయవాదులు

కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ఎపి బిసి న్యాయవాదుల అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆగూరు ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావులు మర్యాద పూర్వకంగా కలిశారు. నగరంలోని ప్రజాసదన్‌లో ఆయనను కలిసి శ్రీకాకుళంలో విమానాశ్రయం ఏర్పాటుకు చొరవ చూపడం ఆనందంగా ఉందన్నారు. వెనుకబడిన జిల్లాను కేంద్ర ప్రభుత్వ సాయం పెద్దఎత్తున సమకూర్చి అభివృద్ధి చేయాలని కోరారు.

వినతిపత్రం అందజేస్తున్న జెవివి నాయకులు

కూటమి ప్రభుత్వం విఫలం

మాజీ స్పీకర్ సీతారాం

బూర్జ: టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆరోపించారు. మండల కేంద్రంలోని ఓ కళ్యాణ మండపంలో వైసిపి విస్తృత స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం చంద్రబాబు బూటకపు సూపర్-6 హామీలను ప్రకటించి ప్రజలను మోసం చేశారని ఎద్దేవా చేశారు. ప్రతి విషయాన్నీ ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని అన్నారు. బాధ్యతగల ప్రతిపక్షంగా ప్రజా గొంతుకగా నిలుద్దామన్నారు. అన్ని రంగాలకూ మేలుచేసిన వైసిపి అధికారం కోల్పోవడం బాధాకరమైన విషయమని అన్నారు. గత రెండు నెలలుగా కూటమి ప్రభుత్వం ప్రజలు మేలైన పాలన అందించలేకపోవడం ప్రజల్లో ఒక రకమైన అసహనం ప్రారంభమైందన్నారు. అలాగే వైసిపి కార్యకర్తలపై దాడులు పెడుతున్నాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని, అందరికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గెలుపు ఓటములు సర్వసాధారణమని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్, ఎంపిపి కర్నెన దీప, జెడ్‌పిటిసి బెజ్జిపురం రామారావు, మండల పార్టీ అధ్యక్షులు కె.గోవిందరావు, వైస్ ఎంపిపిలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణంనాయుడు, బలరాంనాయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మడి రాంబాబు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీతారాం

పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యం

డిఎంహెచ్‌ఒ మీనాక్షి

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్‌ఒ మీనాక్షి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా దోమల వ్యాప్తిని అరికట్టాలని, అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిఎంహెచ్‌ఒ డాక్టర్ బొడ్డేపల్లి మీనాక్షి అన్నారు. ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆమె జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ ఏడు రోడ్ల కూడలి వరకు కొనసాగింది. అనంతరం మాట్లాడుతూ దోమ రహిత గ్రామం, జిల్లాగా తీర్చిదిద్దేలా ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. 1897 ఆగస్టు 20న దోమల నివారణ దినోత్సవంగా ప్రకటించారన్నారు. దోమల నుంచి మలేరియా వ్యాపిస్తోందని సర్ రోనాల్డ్ రాస్ కనుగొన్నారని, నాటి నుంచి ఏటా ప్రపంచ దోమల నివారణ దినోత్సవం నిర్వహించుకుంటామని అన్నారు. పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల నివారణ సాధ్యమన్నారు. జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు 30 మలేరియా కేసులు నమోదయ్యాయని, గతేడాది కంటే ఈ ఏడాది కేసుల సంఖ్య పెరుగుతోందన్నారు. దోమలు కుట్టడం వల్ల అనేక వ్యాధులు ప్రబలు తున్నాయని, ఈ వ్యాధులు ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని అన్నారు. మలేరియా, ఫైలేరియా, డెంగీ వంటి ఎన్నో వ్యాధులకు దోమలే కారణమన్నారు. కార్యక్రమానికి జిల్లా మలేరియా అధికారి పి.వి.సత్యనారాయణ, ఎఎంఒ ఎస్.శ్రీనివాస్, డిసి శ్రీకాంత్, హెల్త్ ఎగ్జిక్యూటర్ పి.మోహిని, సామాజిక కార్యకర్త డాక్టర్ మంత్రి వెంకటస్వామి, లక్ష్మణరావు, జయలక్ష్మి పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE DISTRICT CONSUMER REDRASSAL COMMISSION VIZIANAGARAM IA 57/2024 CC 71/2016

Between :
Poosarla Rama Rao ....Petitioner
And:
M/s Ushodaya Real Estates, Srikakulam and 2 others ......Respondent

NOTICE

1) M/s Ushodaya Real Estates, repted by its Managing Partners Dr No. 7-3-6/5, Saraswathi Mahal Junction, Srikakulam.
2) D Surya Rao, S/o Manmadha Rao, Major, Managing Partner, M/s Ushodaya Real Estates, Plot No.61, SVG Bank Colony, Srikakulam.
3) Pradip Bihani S/o Mavir Prasad Bihari, M/s Ushodaya Real Estates, DrNo.7-3-6/5, Saraswathi Mahal Junction, Srikakulam.

ఇందలి పిటిషన్‌లో ఇందలి ప్రతివాదులు దాఖలు చేసిన చెక్కును రీవాలిడేట్ చేయ కోరుచూ ఇందలి పిటిషనరు దాఖలు చేసిన పిటిషన్‌లో మీకు నోటీసు అందజేసేందుకు ప్రత్యామ్నాంగా పేపరు పబ్లికేషన్ ద్వారా **తే 2-9-2024ది ఉదయం 10-30 గం॥**లకు వాయిదా అయివున్నది. కావున మీరు గాని, మీ తరపు లాయరు ద్వారాగాని కోర్టుకి హాజరై మీకున్న ఆక్షేపణలను తెలియజేయవలెను. లేనిచో మీపై పరోక్షంగా వున్న ఆధారాలు మేరకు తీర్మానం జరుగుతుందని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

P.Dhananjaya Rao
Advocate, Vizianagaram
Cell: 9440711430

IN THE HONOURABLE COURT OF THE DISTRICT CONSUMER REDRASSAL COMMISSION VIZIANAGARAM IA 58/2024 CC 72/2016

Between :
Poosarla Rama Rao ....Petitioner
And:
M/s Ushodaya Real Estates, Srikakulam and 3 others ......Respondent

NOTICE

1) M/s Ushodaya Real Estates, reptd by its Managing Partners Dr No. 7-3-6/5, Saraswathi Mahal Junction, Srikakulam.
2) D Surya Rao, S/o Manmadha Rao, Major, Managing Partner, M/s Ushodaya Real Estates, Plot No.61, SVG Bank Colony, Srikakulam.
3) Pradip Bihani S/o Mavir Prasad Bihari, M/s Ushodaya Real Estates, DrNo.7-3-6/5, Saraswathi Mahal Junction, Srikakulam.

ఇందలి పిటిషన్‌లో ఇందలి ప్రతివాదులు దాఖలు చేసిన చెక్కును రీవాలిడేట్ చేయ కోరుచూ ఇందలి పిటిషనరు దాఖలు చేసిన పిటిషన్‌లో మీకు నోటీసు అందజేసేందుకు ప్రత్యామ్నాంగా పేపరు పబ్లికేషన్ ద్వారా **తే 2-9-2024ది ఉదయం 10-30 గం॥**లకు వాయిదా అయివున్నది. కావున మీరు గాని, మీ తరపు లాయరు ద్వారాగాని కోర్టుకి హాజరై మీకున్న ఆక్షేపణలను తెలియజేయవలెను. లేనిచో మీపై పరోక్షంగా వున్న ఆధారాలు మేరకు తీర్మానం జరుగుతుందని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

P.Dhananjaya Rao
Advocate, Vizianagaram
Cell: 9440711430

IN THE HONOURABLE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) TEKKALI. S.O.P.No.3/2024

Between: **1. Nagavamsam Chandrasekhar, 2. Padala Sridevi, 3. Nagavamsam Kumari** ...Petitioners
And: **Nill** ...Respondents

The petitioners filed the above case for grant of succession certificate in favour of the petitioners to enable the petitioners to pay the loan amount to the Union bank of India, Tekkali and to receive the golden ornaments,as per the amount mentioned in the petition schedule. The above matter stands posted to 30-8-2024. If anybody claims any right or objection to issue the Succession Certificate in favour of the abovementioned petitioners, they may attend before the Hon'ble Court of Civil Judge(Senior Division), Tekkali on **30-8-2024 at 10-30 AM** either in Person or through their Advocate.

(By Order of the Hon'ble Court)
D.V.VIVEKANANDA,9440436751, METTA GOVIND,9885941596,
AMPOLU VAIKUNTARAO, 6305407241, ADVOCATES, TEKKALI.

ఎంపీ అప్పలనాయుడును అభినందిస్తున్న చేనేత కార్మికులు

విజయనగరం ఎంపీకి అభినందనలు

ప్రజాశక్తి- లావేరు

లావేరుకు చెందిన చేనేత కార్మికులు బాసిన నాగేశ్వరరావు లక్ష్మి దంపతులు ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లఘు చిత్రాన్ని చేనేత వస్త్రంపై వేసి మగ్గంపై నేశారు. ఆ వస్త్రాన్ని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి అందజేయగా ఆ వస్త్రాన్ని చూసి సంతోషించారు. ఈ సందర్భంగా ఎంపీ లావేరు గ్రామానికి చెందిన చేనేత కార్మికులు మగ్గంపై నేసినట్టు ప్రధానికి తెలిపగా మోడీ కార్మికులకు అభినందనలు తెలిపినట్లు తెలియ జేయమన్నారని తెలిపారు. తమ ప్రతిభా నైపుణ్యాలను దేశవ్యాప్తంగా తెలిసేలా చేశారని చేనేత వృత్తి కార్మిక దంపతులు మంగళవారం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడును పూలమాలలు వేసి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీ చేనేత కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, కార్మికులు కాసిన వెంకన్న, ఉప్పు జీవానందం, టిడిపి నాయకులు లంకలపల్లి శ్రీను, త్రినాథ్, భాస్కరరావు, నాయకులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

జిఒ 117 రద్దు చేయాల్సిందే

ప్రజాశక్తి- కవిటి

విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తూ, జిఒ నంబరు 117 రద్దు చేయాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని రామయ్యపుట్టుగలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలను కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరినట్టు తెలిపారు. ముఖ్యంగా పని సర్దుబాటులో ఉన్న అసంబద్ధాలను సవరించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబూరావు, జిల్లా కార్యదర్శులు ఎం.మురళీప్రకాష్, జి.మాధవరావు, కవిటి, సోంపేట, ఇచ్ఛాపురం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జానకిరావు, జగదీష్, దొరబాబు, కుర్మారావు, గుడియా శ్రీను పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న మోహన్

పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

పోలాకి: ప్రతి విద్యార్థీ ఒక పారిశ్రామిక వేత్తగా ఎదిగి పలువురికి ఉపాధి అవకాశాలు కలిగించాలని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్మాల్ బిజినెస్ డెవలప్‌మెంట్ (నీస్బడ్) మాస్టర్ ట్రైనర్ మోహన్ అన్నారు. స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన పారిశ్రామిక రంగం - ప్రభుత్వ ప్రోత్సాహకాలు అనే సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యా సంస్థలు, పరిశ్రమల మధ్య అను సంధానం, అవగాహన అంతో అవసరమని అన్నారు. వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు సాధ్యమని సూచించారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలు అందిస్తుందని అన్నారు. విద్యార్థులు ఉద్యోగాలు కోసం చూడకుండా తమ ప్రాంతాలకు అనువైన పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. కళాశాల డైరెక్టర్ సిహెచ్.దుర్గాప్రసాద్, ఎకడమిక్ ఇన్‌ఛార్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఫార్మాసిస్టుల సంక్షేమానికి కృషి

సంతోష్ కుమార్

ఇచ్ఛాపురం: ఫార్మాసిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని రాష్ట్ర ఫార్మాసిస్టు సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్ అన్నారు. సంఘం ఉపాధ్యక్షునిగా నియమించిన సందర్భంగా మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈనకు ఈ అవకాశం ఇచ్చిన ఎపి ఫార్మసిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల సురేష్‌బాబు కి ధన్యవాదాలు తెలిపారు. ఫార్మసీ యాక్టు ప్రకారం ప్రతి మెడికల్ స్టోర్లలో ఫార్మసిస్టు తప్పనిసరి అన్నారు. ఫార్మసీ యాక్టు ప్రకారం ప్రతి ఐదేళ్లకోసారి ఎన్నికలు నిర్వహించాలన్నారు. స్వతహాగా మెడికల్ స్టోర్ పెట్టుకొనే ఫార్మసిస్టులకు సబ్సిడీతో కూడిన రుణాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

పలాస : మాట్లాడుతున్న జడ్జి ప్రసన్నలత

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

టెక్కలి : సెప్టెంబరు 14న టెక్కలి కోర్టు సముదాయాల ఆవరణలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ని సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌ఛార్జి సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. అనుకూలమైన అన్ని క్రిమినల్, సివిల్, ప్రీలిటిగేషన్ కేసులు వంటివి రాజీ చేసుకోవచ్చునని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా సివిల్ కేసులు పరిష్కారమైతే కోర్టు ఫీజు కూడా వాపస్ ఇస్తామని అన్నారు. న్యాయవాదులు, పోలీస్‌లు, ఫిర్యాదుదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పలాస : సెప్టెంబరు 14న లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌ఛార్జి జడ్జి బిఎంఆర్ ప్రసన్నలత తెలిపారు. సివిల్ కోర్టులో మంగళవారం న్యాయవాదులతో, పోలీసులతో లోక్ అదాలత్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కక్షిదారులు కేసుల నుంచి శాశ్వతంగా విముక్తి పొందడానికి అదాలత్‌లు చక్కని వేదికన్నారు. సూపరింటెండెంట్ కృష్ణ పాల్గొన్నారు.

'దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు'

నరసన్నపేట: టిడిపిపై దుష్ప్రచారాలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఈ మేరకు టిడిపి కార్యాలయంలో విలేకరులతో మంగళవారం మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోమవారం రాత్రి ఆర్‌టిసి కాంప్లెక్స్ సమీపంలో టిఫిన్ షాప్ వద్ద జరిగిన సంఘటనకు టిడిపి కార్యకర్త గణపతిరావు పేరు మీద చేసిన ఆరోపణలపై వాస్తవం లేదన్నారు. దీనిపై కొందరు చేస్తున్న దుష్ప్రచారంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. టిఫిన్ షాప్ వద్ద గలాటా చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించామన్నారు. దుష్ప్రచారం చేసే వారిపై పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆక్రమణలో 'చొక్కాకుల బంద'

రైతులకు అందని సాగునీరు

ప్రజాశక్తి- ఆమదాలవలస

పురపాలక సంఘం పరిధి ఆరవ వార్డులోని కాళింగ మన్నయ్యపేటలో ఉన్న చొక్కాకుల బందను అక్రమార్కుల చెర నుంచి విడిపించి పంట పొలాలకు సాగునీరు అందించాలని గ్రామానికి చెందిన పలువురు రైతులు కోరుతున్నారు. వివరాల్లోకి వెళ్తే చింతాడ రెవిన్యూ పరిధి శ్రీకాకుళం రూరల్ పరిధిలోని కాళింగ మన్నయ్య పేట బౌండరీలో ఉన్న చొక్కాకుల బంధ సర్వే నెంబర్ 290లో ఐదెకరాల 60 సెంట్ల విస్తీర్ణంలో ఉండేది. ఈ బందను గ్రామానికి చెందిన కొంతమంది భూస్వాములు ఆక్రమించి పంట పొలాలుగా ఏర్పాటు చేసుకున్నారు. దీంతో చొక్కాకుల బంద కింద ఉన్న సుమారు 80 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందక పంట

గ్రీవెన్స్‌లో రైతులు ఫిర్యాదు చేసిన రశీదు

పొలాలు ఎండి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పంట పొలాలకు సాగునీరు అందించాలని పలుమార్లు స్పందనలో ఫిర్యాదు చేస్తే కొంతకాలం క్రితం ఆర్‌డిఒ శ్రీకాకుళం రూరల్ తహశీల్దార్, విఆర్‌ఒ, సచివాలయ సిబ్బంది వచ్చి చొక్కాకుల బందను పరిశీలించి ఆక్రమణలు తొలగిస్తామని చెప్పారని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఆ తరువాత ఎవరి ఒత్తిడులకు తలొగ్గి మిన్న కుండిపోయారో అర్థం కావడం లేదని రైతులు వాపోతున్నారు.

పట్టించుకోని ప్రజా ప్రతినిధులు

ఇప్పటికే పలుమార్లు ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ రైతుల సమస్యలపై ఎవరూ పట్టించు కోవడం లేదని ఆయకట్టు భూముల రైతులు వాపోతున్నారు. వేలాది రూపాయలు పంటలకు పెట్టుబడి పెట్టి ఆరుగాలం శ్రమించి పంట సాగు చేస్తున్నప్పటికీ సకాలంలో సాగునీరు అందక నష్టపోతున్నామని రైతులు చెబుతున్నారు. రోజురోజుకు తమ ఆశలు ఆవిరై

ఆక్రమణకు గురైన చొక్కాకుల బంద

పోతున్నాయని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో చింతాడ ఎత్తిపోతల పథకం నుంచి లిఫ్ట్ ద్వారా చొక్కాకుల బంధకు నీరు చేరి అక్కడి నుంచి పంట పొలాలకు సాగునీరు అందేదని, నేడు చొక్కాకుల బంధ ఆక్రమణకు గురి కావడంతో పంట పొలాలకు సాగునీరు అందక వరుణుడిపైనే ఆశలు పెట్టుకుని పంట పొలాలను సాగు చేస్తున్నామని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి సాగునీటి సమస్యను పరిష్కరించి చొక్కాకుల బంధం ఆక్రమణల చెర నుంచి విడిపించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

సాగునీరు అందడం లేదు

గడచిన కొన్నేళ్లుగా గ్రామానికి చెందిన భూస్వాముల చేతిలో చొక్కాకుల బంధ చిక్కి దాని కింద ఉన్న ఆయకట్టు రైతులకు సాగునీరు అందడం లేదు. పలుమార్లు ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు. పంట పొలాలకు సాగునీరు అందక పెట్టుబడి పెట్టి పంట పండిస్తున్నప్పటికీ పంట దిగుబడి రాక నష్టపోతున్నాం. చొక్కాకుల బంధను ఆక్రమణల చెర నుంచి విడిపించి సాగునీరు అందించాలి.

– కూన రాజు, రైతు, కె.మన్నయ్యపేట

చొక్కాకుల బంధను పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

సమస్యను పరిష్కరించాలి

గడచిన కొన్నేళ్లుగా చొక్కాకుల బంధపై అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందించాం. ఎటువంటి చర్యలు లేవు. కొత్త ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక తమ సమస్యను పరిష్కరిస్తుందని మీకోసంలో పలుమార్లు వినతి పత్రం అందించిన ఎటువంటి చర్యలు లేవు. అధికారులతో సమస్య పరిష్కారం కాకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం.

– గురుగుబెల్లి రాజశేఖర్, రైతు, కె.మన్నయ్యపేట

సమన్వయంతో పాలన

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

ప్రజాశక్తి- పోలాకి

అందరమూ సహకరించుకుంటూ స్నేహ పూర్వకంగా పాలన అందించాలన్నదే ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ముద్దాడ దమయంతి అధ్యక్షతన మంగళవారం మండల సమావేశం నిర్వహించారు. ముందుగా ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు ఆధ్వర్యాన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వ్యవసాయ, రెవెన్యూ, ఉపాధి హామీ, పంచాయతీ రాజ్, వెలుగు, గృహనిర్మాణ, విద్య తదితర శాఖలపై సమీక్షించారు. సుసరాం, గుప్పిడిపేట సచివాలయ పరిధిలోని యూరియా సరఫరా లేదని, ఎరువుల పంపిణీలో అవకతవకులు జరిగాయని మాజీ ఎంపిపి తమ్మినేని భూషణరావు, సుసరాం సర్పంచ్ దుంపల ఆనందరావు అదికారులను నిలదీశారు. పోలాకి కేంద్రంలో ఇందిరానగర్ కాలనీ, నరసాపురం జగనన్న లే అవుట్లలో ఇళ్ల మంజూరులో అవకతవకలు జరిగాయని, వాటిపై దర్యాప్తు చేయాలని సర్పంచ్ మజ్జి రమణమ్మ కోరారు. కొత్తరేవు పంచాయతీలో ఫారెస్టు భూములు ఉన్నాయని, గ్రామకంఠ భూముల్లో కూడా నిర్మాణాలు నిలుపుదల చేస్తున్నట్లు సర్పంచ్ పద్మావతి ఆరోపించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరి సహకారంతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే నిష్పక్షపాతంగా పరిష్కరిస్తానని అన్నారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడాలన్నారు. పేదరిక నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఎరువుల పంపిణీలో

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమణమూర్తి

రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. సెప్టెంబరు ఒకటి నుంచి గ్రామాల్లో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులు విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి ధర్మాన కృష్ణచైతన్య, వైస్ ఎంపిపిలు కోట అప్పారావు, కె.తాతారావు, ఎంపిడిఒ ఉషశ్రీ, తహశీల్దార్ ఎం.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

జీతాలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

గ్రామ సచివాలయాల్లో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్ కార్మికులు జీతాలు చెల్లించాలని సిఐటియు నాయకులు నంబూరు షణ్ముఖరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు డిఒపిఆర్‌డి మల్లేశ్వరరావును మంగళవారం కలిసి మండలంలోని బొరిగిపేట, శ్యామసుందరాపురం గ్రామ కార్మికులు బమ్మిడి శివ, రోణంకి నందయ్యలు వినతిపత్రం అందజేశారు. ఎన్నిసార్లు జీతాలు చెల్లించాలని విన్నవించుకున్నా కనీసం సమాధానం ఇవ్వడం లేదని, దీనిపై మేఘవరం, బొప్పాయిపురం గ్రామ సచివాలయ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. కరోనా సమయంలో కష్టించి పనిచేశామని అన్నారు. బకాయి జీతాలు చెల్లించాలని, లేకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

స్కూల్ స్వీపర్లకు...

పలాస : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు వేతన బకాయిలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, స్వీపర్లు పి.సుశీల, బి.స్వాతి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంఇఒ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం ఎంఇఒ సిహెచ్.శ్రీనివాసరావును కలిసి వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పాఠశాలల అభివృద్ధిలో భాగంగా స్కూళ్లలో శానిటేషన్ వర్కర్స్‌ని నియమించారని, వారికి గత నాలుగు నెలలుగా జీతాలు అందక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలంతా చాకిరీ చేస్తే నెలకు జీతం ఇవ్వకపోతే కుటుంబం ఎలా గడుస్తుందని ప్రభుత్వాన్ని

పలాస : వినతిపత్రం అందజేస్తున్న గణపతిరావు

ప్రశ్నించారు. తక్షణమే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆదమ్మ, నరసమ్మ, బి.ఉమ, బి.శకుంతల తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు

ప్రజాశక్తి- బూర్జ

సీతారాం బాబునాయుడు

కేవలం రెండు నెలల్లోనే కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలను గుప్పించడం సమంజసంగా లేదని టిడిపి మండల అధ్యక్షులు వావిలపల్లి సీతారాం బాబు నాయుడు అన్నారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం చేసిన విమర్శలకు ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పేదవాడి ఆకలిని తీర్చేందుకు రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నారన్నారు. పింఛన్లు మొత్తాన్ని పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందన్నారు. విశాఖ రైల్వే జూన్ తెప్పించడం గ్రామస్థాయి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా గ్రామసభలను నిర్వహించడం వంటి కార్యక్రమాలు స్పీకర్ దృష్టికి రాకపోవడం శోచనీయ మన్నారు. ఇప్పటికైనా విమర్శలు మానుకోవాలని సూచించారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

ఇచ్ఛాపురం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకోవాలని ఎపిఎం ప్రసాదరావు అన్నారు. వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాలకు సంక్షేమ పథకాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 12న నుంచి సెప్టెంబరు 22 వరకు ప్రత్యేకంగా వంద రోజుల పాటు సర్ఫ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాలను వినియోగించుకుని పారిశ్రామిక వేత్తలుగా తయారు కావాలన్నారు. అనంతరం సీడ్ కాపిటల్, అన్ని రకాల రుణాలు, బ్యాంకు లింకేజీ, స్త్రీనిధిపై వివరించారు. కార్యక్రమంలో చిట్టిబాబు సాహు, రాము, సిసిలు పాల్గొన్నారు.

హత్యాచార ఘటనపై నిరసన ర్యాలీ

కంచిలి : ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి- కంచిలి

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన నిరసిస్తూ మంగళవారం కంచిలి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యాన నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు సంగారు లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ దోషులను కఠినంగా శిక్షిస్తేనే ఇటు వంటి దారుణాలు పునరావృతం కావని అన్నారు. సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు బాధిత రాలి కుటుంబానికి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు.

సోంపేట: కలకత్తాలోని వైద్యురాలి హత్య ఘనటనపై సోంపేటలో సిఐటియు నాయకులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రి నుంచి గాంధీ మండపం కోడలి వరకు ర్యాలీ సాగింది. అనంతరం గాంధీ మండపం కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. సందర్భంగా వారు మాటాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. సంగారు లక్ష్మీనారాయణ, బాబూరావు, హైమావతి, హేమలత, సరోజిని, శారద, భువనేశ్వరి, దానేశ్వరి, కుమారి, పార్వతి, సుశీల, చిరంజీవి, జయరాం పాల్గొన్నారు.

సోంపేట : ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

కాలువలో పూడికతీత

ప్రొక్లెయినర్‌తో కాలువలో చేపడుతున్న పనులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

ఖరీఫ్ సీజన్‌లో వంశధార కుడికాలువ ద్వారా సాగు నీరందించేందుకు వీలుగా ప్రధాన కాలువతో పాటు పిల్ల కాలవల్లో పూడికతీత పనులు చేపట్టారు. మంగళవారం శ్రీకాకుళం, గార మండలాల్లో పల్లివలస పిల్ల కాలువ పనులను ఎమ్మెల్యే గొండు శంకర్ పరిశీలించారు. గతంలో పిల్లకాలువల మరమ్మతు పనులు ఎప్పుడూ చేపట్టలేదని, ప్రధాన కాలువల్లో కూడా గడచిన ఐదేళ్ల కాలంలో కనీసం గుర్రపు డెక్కను కూడా తొలగించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన వివరించారు. ఈ ఏడాది ఒక్కసెంటు భూమి కూడా సాగుకు నోచుకోలేదన్న విమర్శ రానీయకుండా ప్రతి కాలువ పనులు చేపడుతున్నట్టు తెలిపారు. పల్లివలస డంపింగ్ యార్డు సమీపంలోని కుడి ప్రధాన కాలువ 29 ఎల్ డిస్ట్రిబ్యూటరీ జంగిల్ క్లియరెన్స్, సిల్ట్ తొలగింపు పనులు పరిశీలించిన అనంతరం గార మండలం లింగాలవలస ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయనతో నీటి పారుదలశాఖ అధికారులు హాజరయ్యారు.

రణస్థలం రూరల్ : కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

నిందితులను శిక్షించాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. కోలకతాలో పీజీ వైద్య విద్యార్థినిపై చోటు చేసుకున్న అమానవీయ ఘటననపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి డాక్టర్ విష్వక్సేన్ ఆధ్వర్యాన రామతీర్థాలు జంక్షన్ వద్ద పాశవిక అత్యాచార, హత్య ఘటనను నిరసిస్తూ మంగళవారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన ద్వారా పెద్ద ఎత్తున ర్యాలీ, నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ పశ్చిమబెంగాల్ తృణమల్ కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి డిజిఎం ఆనందరావు, కూటమి నాయకులు బాడాన జనార్థనరావు, పిసిని జగన్నాథం నాయుడు, దన్నాన చిరంజీవి, వడ్డాది శ్రీను, మీసాల రవికుమార్, బలరాం, ముప్పిడి సురేష్, కాకర్ల బాబాజీ, జి.స్వప్న, రాంప్రసాద్, రమణ, చిన్న, నాయుడు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : మహిళలపై హత్యాచారాలకు పాల్పడిన దుర్మార్గులను నడిరోడ్డుపై ఉరి తీయాలని ఉద్దానం గోపీనాథపురం గ్రామస్తులు డిమాండ్ చేశారు. కలకత్తాలోని వైద్యురాలి హత్య ఘనటనకు నిరసనగా మంగళవారం రాత్రి గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాదనాల జోగారావు, కర్నీ లింగరాజు పాల్గొన్నారు.

ఆమదాలవలస: కలకత్తాలోని ఆర్ జి గర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో పీజీ విద్యార్థిని డాక్టర్ మౌమితా రేలవత్‌పై హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని జనసేన కార్యాలయం నుంచి వన్ వే జంక్షన్ వద్ద గాంధీ విగ్రహం వద్దకు కొవ్వొత్తులతో ర్యాలీగా వెళ్లి మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పైడి మురళీమోహన్, వీరఘట్టపు బాల మురళి, ఎలకల రమణ, సిర్లాపు గణేష్, చింతాడ అశోక్, పి. వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కవిటి: విధుల్లో ఉన్న వైద్య విద్యార్థిని అత్యాచారం, హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని మాణిక్యపురం ప్రభుత్వాస్పత్రి వైద్యులు భాస్కరరావు, ధనలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం విధులు బహిష్కరించి సిబ్బంది, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేస్తూ మహిళలపై అఘాయిత్యాలు అరికట్టాలి అంటూ నినదించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రతినిధి దేవరాజు సాహు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జరీషా, రాజేష్ మజ్జి, లక్ష్మణ్, ఆస్పత్రి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా బోల్తా పడిన వ్యాన్

మినీ వ్యాన్ బోల్తా

కోటబొమ్మాళి: మండలంలోని జాతీయ రహదారి తర్లిపేట సమీపంలో మంగళవారం సన్‌ఫ్లవర్ ఆయిల్ డబ్బాలు, నూనె ప్యాకెట్లతో వెళ్తున్న మిని వ్యాన్ వెనుక టైరు పేలిపోవడంతో అదుపుతప్పి రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న హైవే పెట్రోలింగ్ సిబ్బందికి సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను సరిచేశారు. డ్రైవర్, క్లీనర్ క్షేమంగా బయటపడడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

నిందితులను ప్రవేశపెట్టిన సిఐ పైడయ్య

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ప్రాంతంలో దొంగతనాలకు పాల్పడుతున్న భువనేశ్వర్, పశ్చిమబెంగాల్ ప్రాంతాలకు చెందిన సింహాదాస్, తరినీరావు, దిపనాకర్ రాయ్, దిలీప్, రాయ్ అనే అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసినట్లు టెక్కలి సిఐ పి.పైడయ్య తెలిపారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్లలో మంగళవారం విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. గత నెల 31న చోరీ జరిగిందని, సిసి కెమెరాలో గుర్తించి పలాస రైల్వే సమీపంలో తిరుగుతుండగా సమాచారం తెలుసుకొని నిందితులను పట్టుకున్నామని తెలిపారు. టెక్కలి, కాశీబుగ్గ, ఇచ్ఛాపురం ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు చెప్పారు. వారి వద్ద నుంచి 11.1/2 తులాల బంగారం, రూ.ఏడు వేలు నగదు స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు. ఈయనతో పాటు ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు, ఎఎస్ఐ టి.నర్సంగరావు, సిబ్బంది ఉన్నారు.

పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే అశోక్

ఎస్‌పిని కలిసిన ఎమ్మెల్యే

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డిని మంగళవారం కలిశారు. జిల్లా ఎస్‌పి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు. శాంతిభద్రతలు, విధి నిర్వహణలో ఉన్న పోలీస్ అధికారులు తీరు తెన్నులపై మాట్లాడారు.

నేడు మెళియాపుట్టి మండల సమావేశం

మెళియాపుట్టి : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ పడాల చంద్రకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిపి రాణా ఈశ్వరమ్మ అధ్యక్షతన ఉదయం 10.30 గంటలకు సమావేశం నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. విధిగా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొవాలన్నారు. పూర్తి సమాచారంతో మండలస్థాయి అధికారులు పాల్గొవాలని సూచించారు.

సజావుగా పని సర్దుబాటు

టెక్కలి : మండలంలో ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియ సజావుగా మంగళవారంతో ముగిసింది. మండలంలో మూడు హిందీ, ఒక బయాలజీ సైన్స్ పోస్టులను భర్తీ చేశారు. పని సర్దుబాటు ప్రక్రియని ఉపాధ్యాయ సంఘాలు బహిష్కరించినా పని సర్దుబాటు ప్రక్రియ నిర్వహించారు. ఎంఇఒలు దల్లి తులసీరావురెడ్డి, దాసుపురం చిన్నారావుల పర్యవేక్షణలోఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియ సజావుగా ముగిసింది.

సాహితీవేత్త ముత్యం మృతి తీరనిలోటు

ప్రజాశక్తి- పొందూరు

ప్రముఖ సాహితీవేత్త, దార్శనికుడు ఆచార్య కె.ముత్యం మృతి తెలుగు సాహిత్యానికి తీరని లోటని విశ్రాంత తెలుగు రీడర్ డా.అల్లంశెట్టి చంద్రశేఖరరావు, నామ విజ్ఞానవేత్త వాండ్రంగి కొండలరావు ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు, కవి గరిమెళ్ల సత్యన్నారాయణ, విప్లవ కవి పాణిగ్రాహి సుబ్బారావు తదితర ప్రముఖుల సాహిత్యంపై విశిష్ట పరిశోధనలు చేసిన మహానుభావుడని కీర్తించారు. మరో స్వాతంత్ర్య యోధుడు పుల్లెల శ్యామసుందరావు జీవిత చరిత్రను సమగ్రంగా చిత్రీకరించారని పేర్కొన్నారు. శ్రీకాకుళం గిరిజనోద్యమంపై ఎన్నో రచనలు చేసి చైతన్యం కలిగించారన్నారు. ఆయన తెలంగాణాకు చెందిన రచయిత అయినప్పటికీ శ్రీకాకుళం జిల్లాపై ఎనలేని అభిమానాన్ని కనబరిచారన్నారు. జిల్లాలో జరిగిన అనేక సాహిత్య సభల్లో పాల్గొనడం విశేషమని వ్యాఖ్యానించారు.

నందికొండలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

మండల కేంద్రంలోని సరుబుజ్జిలి పంచాయతీ పరిధి నందికొండలో మంగళవారం పారిశుధ్య పనులు సర్పంచ్ బొడ్డేపల్లి చాందిని హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో నాలుగు వీధుల్లో ఉన్న మురుగు కాలువలతో పాటు ప్రధాన రహదారికి ఇరువైపుల కాలువల్లో పూడికతీతలు చేపట్టారు. పలు ప్రాంతాలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి గ్రామంలో మొత్తం బ్లీచింగ్ చల్లించారు. ఇటీవల ఈ గ్రామంలో పలువురికి విష జ్వరాలతో పాటు ఒక యువకుడికి డెంగీ లక్షణాలు కనిపించడంతో సర్పంచ్ ముందస్తు చర్యల్లో భాగంగా పారిశుధ్య పనులు చేపట్టారు. కార్యక్రమంలో కార్యదర్శి బి. అనిల్ కుమార్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులు

మాట్లాడుతున్న సిఐ శ్రీనివాసరావు

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి- పోలాకి

యువత క్రీడలపై ఆసక్తి కలిగి ఉండాలని నరసన్నపేట సిఐ జె.శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని గుప్పిడిపేట పంచాయతీ చిన్నకొవిరిపేటలో ఎస్ ఎండ్ పి గ్లోబల్ ఇన్స్ కంపెనీ సహకారంతో మంగళవారం స్పోర్ట్స్, ఫిట్నెస్, జిమ్ ఎక్విప్మెంట్ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు క్రీడలు ఆసక్తి కలిగి ఆడినట్లు అయితే శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసం ఉంటుందన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు. ఈ సంస్థ ద్వారా ఈ మంచి పనిజరగడానికి ముఖ్య కారణమైన పొట్నూరు వరప్రసాద్‌ను, సంస్థ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు మల్లేశ్వరరావు, టి.బ్రహ్మం, రఘు, గోవింద్, పోలాకి మండల జనసేన పార్టీ అధ్యక్షులు నందిపిల్లి దండాసి, పొన్నాడ మల్లేష్, సురపతి నీలయ్య, లబ్బ ధనలక్ష్మి, నందిపల్లి జోగారావు, సురపతి లక్ష్మణరావు, ఎర్రయ్య పాల్గొన్నారు.

రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

ప్రజాశక్తి- పలాస

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వార్డు కౌన్సిలర్ ప్రతినిధి డొక్కరి శంకర్ అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 30 వార్డు పరిధిలోని ఉదయపురంలో పలాస క్యాజుల్యాండ్ వనిత, రాగోలు జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యాన మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మేరకు 150 మందికి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు తర్లాన శ్వేత కుమారి, కార్యదర్శి మల్ల సంతోషి, కోశాధికారి తూముల గాయత్రి, పూర్వ అధ్యక్షులు మల్లా జయశ్రీ పాల్గొన్నారు.

శిక్షణలో పాల్గొన్న మహిళలు

బ్యూటీషియన్లకు వృత్తినైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

స్టార్ బ్యూటీస్ ఆధ్వర్యాన మంగళవారం హోటల్ గ్రాండ్‌లో స్ట్రీచ్ ప్రొఫెషనల్ లుక్ అండ్ లెర్న్ కార్యక్రమం నిర్వహించారు. బ్యూటిషియన్ల వృత్తి నైపుణ్య శిక్షణలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అడ్వాన్స్డ్ కాస్మోటాలజిస్ట్ ప్రిస్కిల్లా గిరిరాజ్ పర్యవేక్షించారు. బెంగుళూరుకు చెందిన ప్రొఫిసనర్స్ రవి, ప్రవీణ్, రోహిత్, షఫిలు బ్యూటిషీయన్లకు పవర్ పాయింట్ ప్రజంటేషన్, లైవ్ డెమో ద్వారా పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి స్టార్ బ్యూటీస్ శారదా, సత్య, రాధారాణి, భాను, స్రవంతి, సావిత్రి, కవిత, శాంతి, సాయిసుధ, శిరీషతో పాటు లావణ్య, ధనుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో అలరించిన కీర్తనలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

తిరుమల వెంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో హరినామ అఖండ నామ సంకీర్తనలో భాగంగా ఇచ్ఛాపురానికి చెందిన వెంకటేశ్వర భక్త బృందం అలరించిన అన్నమయ్య కీర్తనలు భగవద్గీత శ్లోకాలు, ఘంటసాల పాడి వెంకటేశ్వరస్వామి పాటలు వీనులకు విందుగా అలరించాయి. ముందుగా వాతాపి పాటతో ప్రారంభమై 'నమో వెంకటేశా నారాయణ నీ నామమే, కట్టేదుర వైకుంఠం తిరు తిరు జవరాల నీ కొండకు నీవే రప్పించుకో' చక్కని పాటలు పాడి భక్తుల హృదయాలను దోచుకున్నారు. కళాకారులు వెంకటేశ్వర జయలక్ష్మి దంపతులు హైమకుమారి, గుణ లాభాల వెంకటరావు మాస్టర్ సుమలత దంపతులు, కీబోర్డుపై హేమంత్ బాడిత్య తబలా నిత్య నందు బాడిత్య పాల్గొన్నారు. కళాకారులకు తిరుమల తిరుపతి దేవస్థానం కళాకారులకు సత్కరించారు.

ఎయిడ్స్‌పై అవగాహన

ఇచ్ఛాపురం : మండలంలోని బెల్లుపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మీకు తెలుసా కార్యక్రమంలో భాగంగా ఎయిడ్స్ నియంత్రణపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మనోహర్ ప్రచార మార్గాలు, నిర్వహ, వ్యవహరాలు గురించి వివరించారు. కార్యక్రమంలో వై.రవికుమార్, రఘునాథ్ అప్పలనరసమ్మ, ఆశా వర్కర్లు

పలాస : ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని కాశీబుగ్గ విద్యా వాహిని కళాశాల కరస్పాండెంట్ పైల తిరుమలరావు అన్నారు. కాశీబుగ్గ విద్యా వాహిని కళాశాలలో మంగళవారం జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ, వైసిబి ప్రాజెక్టు ఆధ్వర్యాన విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ.గిరిబాబు, సంధ్య, ఆర్.కవిత, ప్రాజెక్టు మేనేజర్ ఎం.మాధవరావు పాల్గొన్నారు.

ఘనంగా 'పాతూరి' జయంతి

శ్రీకాకుళం అర్బన్ : పాతూరికి నివాళ్లర్పిస్తున్న ఉగ్రసేను

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని బలగ శాఖా గ్రంథాలయంలో మంగళవారం కళా ప్రపూర్ణ పాతూరి నాగభూషణం 117వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి గ్రంథాలయాధికారి పి.ఉగ్రసేను పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అయ్యంకి వెంకట రమణయ్య తరువాత దాదాపు అర్ధ శతాబ్దం పాటు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం రథసారథిగా పాతూరి పని చేశారన్నారు. గ్రంథాలయ ఉద్యమాన్ని స్వాతంత్రం ఉద్యమానికి దిక్సూచిగా మార్చారన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బోట్ గ్రంథాలయాన్ని తొలిసారిగా 1935-42 మధ్య తెనాలి బ్యాంక్ కాలువపై నిర్వహించడంలో ఆయన పాత్ర ఎంతో కీలమన్నారు. కార్యక్రమంలో సహాయకులు కె.అనిత, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

లావేరు: స్థానిక శాఖా గ్రంథాలయంలో పాతూరి నాగభూషణం జయంతిని నిర్వహించారు. గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు పాతూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయన జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను గ్రంథాలయం తరపున అందజేశారు. కార్యక్రమంలో సహాయకులు టి.వీరభద్రుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : సంతబొమ్మాళి శాఖాగ్రంథాలయంలో పాతూరి నాగభూషణం జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా గ్రంథాలయాధికారి కె.రామకృష్ణ నాగభూషణం చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు బాబూరావు, రీడర్స్ ఉమామహేష్, నారాయణ, లోకేష్, ఎంపిపి స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లావేరు : నివాళ్లర్పిస్తున్న గ్రంథాలయాధికారి, విద్యార్థులు

ముత్యం మృతి ప్రజా ఉద్యమాలకు లోటు

ప్రజాశక్తి- పలాస

చరిత్ర పరిశోధకులు డాక్టర్ కె.ముత్యం మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మద్దిల రామారావు, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్తిరి దానేష్‌లు అన్నారు. మంగళవారం ఆయన మృతికి తీవ్ర సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంస్కృతిక రంగంలో చరిత్ర అధ్యాపకుడిగా ఆయన ఎన్నో రచనలు చేశారని, ఉత్తర తెలంగాణ, నిజామాబాదులో 1952లో జన్మించారని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ తెలుగు పూర్తి చేశారని అన్నారు. విద్యార్థిగా ఉన్న సమయంలోనే పిడిఎస్‌యు విప్లవ విద్యార్థి సంఘానికి అధ్యక్షుడుగా ఎన్నికైన దగ్గర నుంచి ఆయన మృతి చెందే వరకు అంకితభావంతో పనిచేశారని అన్నారు. సంతాపం తెలిపిన వారిలో వంకల మాధవరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, తెప్పల ఢిల్లీరావు, వైకుంఠరావు, జుత్తు వీరిస్వామి, పి.నాగేశ్వరరావు, వంకల అప్పయ్య ఉన్నారు.

మందస : స్వతంత్ర్య సమరయోధులు కె.ముత్యం మందస జమీందారీకి వ్యతిరేకంగా జరిపిన పోరాటంపైన, ఉద్యమ సాహిత్యంపై ఎన్నో పుస్తకాలు రచించి ఈ ప్రాంతానికి విశిష్టమైన సేవలను అందించారని మార్పు పద్మనాభం ట్రస్టు అధ్యక్షులు డాక్టర్ ఎం.ఖగేశ్వరరావు అన్నారు. మండలంలోని హరిపురంలో మార్పు పద్మనాభం ట్రస్టు గ్రంథాలయంలో ముత్యం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం పోరాటం చేశారని అన్నారు. కార్యక్రమంలో రైతాంగ సాధన కమిటీ అధ్యక్షులు ఎం.మాధవరావు, పిడిఎం పి.దుర్యోధన, ఎ.కోటి, సిఎల్‌సి సోమనాథం, ఎస్.భీమారావు, టి.జయరాం పాల్గొన్నారు.

మందస : చిత్రం వద్ద నివాళ్లర్పిస్తున్న నాయకులు

మొక్కల పంపిణీ

నాటేందుకు సిద్ధంగా ఉంచిన మొక్కలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరాన్ని సుందరంగా మారుద్దామని, పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా ముందుకు వెళ్దామని ఎస్ఐ మొజ్జాడ ప్రవల్లిక అన్నారు. సిక్కోలు స్వచ్ఛంద సేవాసమితి వ్యవస్థాపకులు శిల్లా రమేష్ ఆధ్వర్యాన ఢిల్లీకి చెందిన గూంజ్ సంస్థ సహకారంతో 25 వేల ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమం మంగళవారం చేపట్టారు. సింగుపురం హైస్కూల్ ఆవరణలో మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు పెంచాలన్నారు. సంస్థ సభ్యులు శివతేజ మాట్లాడుతూ కాలుష్య రహిత జిల్లాగా ఉంచడానికి పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతన్నట్లు చెప్పారు. మొక్కలు కావాల్సిన వారు ఆధార్ కార్డు నకలు అందజేసి తీసుకోవచ్చన్నారు. మొక్కలు నాటిన తర్వాత చిత్రాలను వాట్సాప్ ద్వారా 7075666108, 8106218184, 9160966095, 6309588342 నెంబర్లకు పంపాలన్నారు.

పలువురు ఆర్థికసాయం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

పేద ఇంటి అమ్మాయి పెళ్లి కోసం తమవంతుగా ఉద్దానం అభ్యుదయ సేవా సమితి సభ్యులు రూ.పది వేలు ఆర్థికసాయం అందించారు. మండలంలోని పుండిలోని పెళ్లి కుమార్తె పుట్ట గౌతమిని కలిసి నగదు మొత్తాన్ని ఆమెకు మంగళవారం అందించారు. గౌతమి తండ్రి చిన్నప్పుడే చనిపోయారు. తల్లి లక్ష్మి కష్టపడి పెంచింది, నిరుపేద కుటుంబం రెక్క ఆడితే గాని డొక్క ఆడని బతుకు. అమ్మాయికి పెళ్లి కుదిరింది. పెళ్లి కొడుకు కట్న కానుకలు ఆశించకుండా పెళ్లికి ముందుకొచ్చాడు. కనీస ఖర్చులకు కూడా డబ్బు లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని సేవా సమితి సభ్యులు ముందుకొచ్చి తమ సహకారం అందించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే మా లక్ష్యమని ఉద్దానం అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు తామాడ లక్ష్మణరావు అన్నారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు సిహెచ్.పాపారావు, మండల నీలయ్య, గణేష్, చింత శ్రీను, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందిస్తున్న సభ్యులు

టెక్కలి : మండలంలోని నర్సింగపల్లికి చెందిన ఉర్జాన గణపతిరావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయాడు. గ్రామానికి చెందిన నర్సింగపల్లి సేవా సంఘం ట్రస్టు పేరున రూ.34,600 నగదును కుటుంబ సభ్యులకు మంగళవారం ఆందించినట్లు నిర్వాహకులు ఎన్ని షణ్ముఖరావు తెలిపారు. కార్యక్రమంలో సంఘ నిర్వాహకులు పెదరట్టి మణి, తోట ఆనంద్, రట్టి సప్తగిరి, పతివాడ రవి పాల్గొన్నారు.

లైన్ షోయింగ్‌లో 'వీడింగ్' తప్పనిసరి

పంట పొలంలో వీడింగ్ చేస్తున్న రైతులు

ప్రజాశక్తి- ఆమదాలవలస

లైవ్ షోయింగ్‌లో వీడింగ్ తప్పనిసరని డిజిటల్ ఎల్‌టు సురేష్ అన్నారు. మంగళవారం మండలంలోని నిమ్మ తొర్లాడలో మాట్లాడుతూ లైన్ షోయింగ్ పంటలో వీడింగ్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ఈ విధంగా వీడింగ్ చేయడం వలన పంటలో అధిక సంఖ్యలో పిలకలు రావడంతో పాటుగా కలుపు కూడా నివారణ అవుతుందని తెలిపారు. ఈ విధంగా నాట్లు వేసిన 15 రోజుల తర్వాత మూడుసార్లు వీడింగ్ చేసుకున్నట్లయితే పంట దిగుబడి కూడా పెరుగుతుందన్నారు. యూనిట్ ఇన్‌ఛార్జి నక్క చిరంజీవి మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట వేసిన అన్ని పొలాల్లో రైతులతో వీడింగ్ చేయిస్తున్నామని అలాగే క్షేత్రస్థాయిలో పంటలో రాజీలేని సూత్రాలను పాటించేలా రైతులను సమాయత్తం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తిరుపతి, లక్ష్మి, కృష్ణవేని, జానకిరామ్ పాల్గొన్నారు.

డాన్స్ చేస్తున్న విద్యార్థులు

ఘనంగా ఫ్రెషర్స్ డే

పలాస: విద్యార్థులకు చదువుతో పాటు ఆటాపాటలు అవసరమని, విద్యార్థులకు ఇంటర్మీడియట్ దశే కీలకమని పాఠశాల ప్లస్ ప్రధానోపాధ్యాయుడు ఎస్.వి.రమణ అన్నారు. మండలంలోని బ్రాహ్మణతర్ల ఉన్నత పాఠశాల ప్లస్ జూనియర్ బాలికల కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికల జూనియర్ కళాశాలను అందరూ వినియోగించుకొని బాలిక విద్యకు ప్రోత్సహించి మహిళా సాధికార దిశగా దూసుకుపోవాలని అన్నారు. అనంతరం సినీగీతాలకు విద్యార్థులు డాన్స్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు ఆర్.బాలశంకరం, సభ్యులు ఎ.కృష్ణారావు, జి.అప్పారావు, సీనియర్ ఉపాధ్యాయులు అప్పన్న ఈశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

తిలక్ పరామర్శ

కోటబొమ్మాళి: మండలంలోని కొత్తపేటకు చెందిన వైసిపి నాయకులు దుక్క వెంకటరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.

చిత్రపటానికి పూలమాల వేస్తున్న తిలక్

విషయం తెలుసుకున్న కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పేరాడ తిలక్ మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కుటుం బానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈయనతో పాటు జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావు, నందిగాం ఎంపిపి ఎన్.శ్రీరామ్మూర్తి, వైఎస్ ఎంపిపి దుక్క రోజా, సర్పంచ్‌లు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు ఉన్నారు.

పశు సంపద అభివృద్ధికి కృషి

రణస్థలం రూరల్ : ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

రైతులు పశుసంపద అభివృద్ధి కృషి చేయాలని ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వరరావు అన్నారు. మండలంలోని బంటు పల్లిలో మంగళవారం జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆవులు, గేదలు పెంచడం ద్వారా పాడి అభివృద్ధి జరుగుతునన్నారు. వీటి ద్వారా వచ్చే గత్తం పంటలకు ఎరువుగా ఉపయోగపడుతుందన్నారు. ఈ పంట మంచి దిగుబడితో పాటు ఆరోగ్యంగా ఉంటుందన్నారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం ద్వారా పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేయడం ద్వారా వ్యాధి నియంత్రించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నడుకుదిటి రజని, తిరుపతిపాలెం సర్పంచ్ ఆకుల రవి కుమార్, పైడయ్యరెడ్డి, మురళి, రవి, గోపి పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

టెక్కలి రూరల్: మండలంలోని తిర్లంగి, గూడెం గ్రామాల్లో 237 పశువులకు గాలి కుంటూ వ్యాధి సోకకుండా టీకాలు మంగళవారం వేసినట్లు మెట్ట పూర్ణచంద్రరావు తెలిపారు. ఈ వ్యాధి సోకిన పశువుల్లో అధిక జ్వరం, నోటి నుంచి చొంగ, నోటిలో, కాలి గిట్టలు మధ్య కురుపులు, పాలు దిగుబడి తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఈ వ్యాధి వైరస్ వల్ల కలుగుతుందన్నారు. ఈ వ్యాధి ఒక పశువు నుంచి వేరొక పశువుకు గాలి ద్వారా, చొంగ ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. అందుకు ముందస్తుగా ఈ టీకాలు వేస్తున్నామని అన్నారు. కార్యక్రమం మాజీ సర్పంచ్ దవల రామచంద్రుడు, దవల రాజశేఖర్, పశు వైద్య సిబ్బంది అనిల్‌కుమార్, చిన్నమ్మి, వరలక్ష్మి, ధనలక్ష్మి, ప్రసాదరావు, బాబూరావు పాల్గొన్నారు.

సకాలంలో వ్యాక్సినేషన్ వేయించాలి

సరుబుజ్జిలి: పాడి రైతులు పశువులకు సకాలంలో వ్యాక్సినేషన్ వేయించడం వలన వివిధ రకాల వ్యాధులను అరికట్టవచ్చునని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ సుబ్రహ్మణ్యం తెలిపారు. మండలంలోని పురుషోత్తపురం పెద్ద సవళాపురం గ్రామాల్లో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధుల నివారణకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల శాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. పురుషోత్తపురం పశువైద్యాధికారి డి.సతీష్ కుమార్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సరుబుజ్జిలి : ఆవుకు టీకా వేస్తున్న పశువైద్యాధికారి

దార్శనికుడు రాజీవ్‌గాంధీ

నివాళ్లర్పిస్తున్న పరమేశ్వరరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

దేశాన్ని సర్వతోముఖాభివృద్ధిని సాధించడానికి వినూత్న ఆలోచనలను అమలు చేసిన దార్శనికుడు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పరమేశ్వరావు మాట్లాడుతూ దేశాన్ని సాంకేతిక యుగంలోకి నడిపించడమే కాకుండా దేశ సమగ్రత, అభివృద్ధి, సమైక్యతకు కట్టుబడిన నాయకుడన్నారు. అతి చిన్న వయసులో క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాని పదవిని చేపట్టి విజయవంతంగా ప్రపంచ గుర్తింపు తీసుకొచ్చారన్నారు. .నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మతవిద్వేషాలకు ఆజ్యం పోస్తూ, చాందసత్వాన్ని పెంపొందిస్తోందని విమర్శించారు. అనంతరం నగరంలోని బెహరా మానసిక వికలాంగుల కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు డి.గోవింద మల్లిబాబు, ఆమదాలవలస, ఇచ్ఛాపురం, నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు సనపల అన్నాజీరావు, మాసుపత్రి చక్రవర్తిరెడ్డి, మంత్రి నరసింహమూర్తి, పిసిసి అధికార ప్రతినిధి చింతాడ దిలీప్, జిల్లా కిశాన్ సెల్ అధ్యక్షులు కోత మధుసూదనరావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు కెవిఎల్ఎస్ ఈశ్వరి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెల్ల సురేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తూరు శైలజ తదితరులు పాల్గొన్నారు.